https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12 ఆదివారం సెప్టెంబర్ 24-2023
https://vijayamdaily.com





# కాంగ్రెస్, కామ్రేడ్‌ల స్నేహం
# చిగురించేనా..?

- పొత్తులు సఫలమా..? విఫలమా..?
- ఆయోమయంలో నేతలు..కార్యకర్తలు
- భయాందోళనలో కాంగ్రెస్ ఆశావాహులు
- పసిగట్టలేకపోతున్న పొలిటికల్ ఎనాలసిస్టులు

**7లో..**





కాంగ్రెస్, కామ్రేడ్ల పరిస్థితి ఎవరికి అర్థం కావడం లేదు.. పొత్తులంటున్నారు.. ఎవరి పని వారే చేసుకుంటున్నారు.. ఎన్నికల సమయం ముంచుకోస్తున్న చీమ కుట్టినట్లు వ్యవహరించడం లేదు.. పొత్తులకు సంబంధించిన ప్రక్రీయ ప్రారంభం కాకుండానే పొత్తులే అంటూ ఎవరికివారు వేమునాతీరుగానే వ్యవహరిస్తున్నారు.. ఒక వైపు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించేందుకు కసర్తతు చేస్తోంది.. ఫలితంగా కామ్రేడ్లు ఆయోమయంలో పడిపోయారు... కార్యకర్తలు కన్ఫ్యూజన్ లో ఉండిపోయారు.. పొలిటికల్ ఎనాలసిస్టులు కూడా పసిగట్టలేకపోతున్నారు.. పొత్తుల సంగతేమో..కానీ.. ఆశావాహులు మాత్రం టెన్షన్ తో కలవరపడుతున్నారు.. కాంగ్రెస్ అభ్యర్థుల్లో కలవరం మొదలైంది.. టిక్కెట్ మాకా..కామ్రేడ్ల కా..? అంటూ ఆందోళన చెందుతున్నారు.. కానీ దోస్తికి సంబంధించిన ప్రక్రీయ ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు.. అనే విషయాలపై 'విజయం' ప్రతినిధి అందించే రాజకీయ విశ్లేషణ్మాత్మక కథనం..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు దూరంగా ఉన్న కమ్యూనిస్టులు, రాబోయే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీతో వెళ్దామనుకున్నారు.. కానీ సీఎం కేసీఆర్ మోసంతో కమ్యూనిస్టులు కలవరపడ్డారు.. ఏం జరిగిందో తెలుసుకునే లోపే అన్ని జరిగిపోయినయ్.. అలిగిపోయిన అల్లుడు తిరిగి వచ్చినట్లు కాంగ్రెస్ గూటి వైపు చూస్తున్నారు.. రాబోయే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని చెబుతున్నప్పటికి టిక్కెట్ల లొల్లి ఆ పార్టీలను కలవనీవ్వడం లేదు.. ఎన్నికల సమీపిస్తున్నప్పటికి కమ్యూనిస్టులు నిశబ్ధం పాటిస్తున్న తరుణంలో కాంగ్రెస్ కూడా తమ పని తాము చేసుకుంటూ వెళ్లిపోతుంది.. కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియలో నిమగ్నమైంది.. కొద్ది రోజుల్లోనే అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.. అయితే కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులను కలుపుకుని పోతుందా..? మధ్యలోనే వదిలేస్తుందా..?

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీలో పరిస్థితి అక్కరుకు రాని పిన్నమ్మ అన్నట్లుగా మారింది.. నాడు పూర్తి బలంగా ఉన్న కమ్యూనిస్టులు ఏళ్లు గడుస్తున్నా కొద్ది ఆ పార్టీలకు ప్రాతినిధ్యం లేకుండా పోతుంది.. రాజకీయ ఎత్తుల్లో వెనకబడిపోతున్న కమ్యూనిస్టు పార్టీలు, ఆయా పార్టీలతో పొత్తులకు చేయిచాపడంతోనే తమ ప్రాభల్యాన్ని కొల్పోతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మణిపూర్ మరణ హోమం.. దేశ సమగ్రతకు ముప్పు

ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్సీ కె.యస్ లక్ష్మణరావు.

మనువాదన్ని పాతరేయదానికి ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి: జూపూడి ప్రభాకర్

కార్పొరేట్ శక్తులకు మణిపూర్ సంపదను అప్పగించటానికే మణిపూర్ హింస: పీవీ

డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ నిర్వహించిన సెమినార్ విజయవంతం

(ఖమ్మం-విజయంన్యూస్)

మణిపూర్ మరణహోమంతో దేశ సమగ్రతకు ముప్పు వస్తుందని, ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ ప్రభుత్వం కావాలనే ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ్ రావు విమ్మర్శించారు. భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ)ఖమ్మం జిల్లా కమిటీ అధ్యర్యంలో "మణిపూర్ మారణకాండ-దేశ రాజకీయ ముఖచిత్రం"నిర్వహించిన ఈ సెమినార్ కు జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో ప్రధాన వక్తగా సమాజక, రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్సీ కె.యస్ లక్ష్మణరావు మాట్లాడుతూ బిజెపి,ఆర్ఎస్ఎస్ మతోన్మాద%శీ% నుండి దేశాన్ని రక్షించుకోవటం మనందరి భాద్యతగా ఉండాలి.ఎందుకంటే ఒకే జాతి, ఒకే చట్టం, ఒకే న్యాయం, ఒకే పాలసీ, ఒకే మతం అంటూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ రాజ్యాంగ మూలసూత్రాల పై మెరుపు దాడులు చేస్తుంది.దానిలో భాగమే మణిపూర్ లో జరుగుతున్న హింస అన్నారు. -మణిపూర్ మరణ హోమంతో దేశ సమగ్రతకు ముప్పు తెచ్చిన మోడీ,బీజేపీ విధానాలపై ప్రజలు ఉద్యమించాలని ఆయన పిల్పునిచ్చారు.ఈ సందర్భంగా బిగ్ టి.వి ఎడిటర్ ఇన్ చీఫ్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మణిపూర్ లో ఉన్న నాగ కుకీలు నివసిస్తున్న ప్రాంతంలో ప్రకృతి సంపదను ఘనులను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నమే ఈ హింస అన్నారు. మాజీ ఎమ్మెల్సీ, జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ కుల,మతాలను రాజకీయలోకి జోపించి బీజేపీ, మోడీ మతోన్మాద రాజకీయాలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న. నాగేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ, మోడీ మతోన్మాద రాజకీయాలు దేశంలో పరాకాష్టకు చేరుకున్నాయని అందరు తీవ్రంగా ప్రతిఘటించడానికి సిద్ధ పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా యూ.సి.యస్.ఓ వ్యవస్థాపక అధ్యక్షుడు గుడిబండ్ల.దీపక్ గారు, రైతు సంఘం జిల్లా నాయకులు బండి. రమేష్, డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బసీరుద్దీన్, యంగ్ ఉమెన్ రాష్ట్ర కన్వీనర్ రోషనీ ఖాన్,ప్రముఖ విద్యావేత్తలు ఐవి.రమణారావు, రవి మారుతి, డి.వై.యఫ్.ఐ జిల్లా నాయకులు చింతల.రమేష్, శీలం. వీరబాబు, సత్తెనపల్లి. నరేష్,భూక్యా. ఉపేందర్ నాయక్, కూరపాటి. శ్రీను, కె. సుజాత,బట్టు.రాజు, దిండు. మంగపతి, బొడ్డు. మధు, గుమ్మ. ముత్తరావు, కనపర్తి. గిరి, రావులపటి.నాగరాజు, బడా.శబాష్ రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం కూలీ బందు పథకం ప్రకటించాలి

**నెలకు రూ .5000 రూపాయలు చొప్పున వ్యవసాయ కార్మిక కూలీలకు మంజూరు చేయాలి..**

**తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక సంఘం...**

(కూసుమంచి-విజయంన్యూస్)

వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం కూలీ బందు పథకం ప్రకటించాలని, వ్యవసాయ కార్మిక కూలీలకు ప్రతి నెలకు రూ .5000 రూపాయలు చొప్పున మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కు వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ సంపత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాస్ రావు మాట్లాడుతూ...వ్యవసాయ కార్మికులు ఉపాధి పనులు చేస్తూ పని పని ప్రదేశంలో.సరైన సౌకర్యాలు లేకపోవడంతో పని చేస్తూ మృతి చెందుతున్నారని వారి కుటుంబాలకు ఎలాంటి భీమా సౌకర్య ప్రభుత్వం కల్పించడం లేదని , వెంటనే కూలీ బీమా పథకం వారి అమలు చేసి ఆ కుటుంబం ఆదుకోవాలని,వివిధ ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందెందుకు రేషన్ కార్డు అవసరం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సంపత్ కుమార్ మాట్లాడుతూ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు శీలం గురుమూర్తి, మూడు గన్యా నాయక్ పాల్గొన్నారు.

# డెంగ్యూ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఏన్కూరు, సెప్టెంబర్ 23(విజయం న్యూస్):**

డెంగ్యూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ అధికారులు కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డెంగ్యూ సీజనల్ వ్యాధులపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెత్తా చెదారాన్ని, మురికి నీటిని తొలగించాలని కొబ్బరి బోండాల్లో, టైర్లలో, నీటి తొట్లలో నీరు నిల్వ లేకుండా చూడాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలని కోరారు. దోమల నివారణా చర్యలు ముమ్మరంగా చేయాలని, తద్వారా డెంగ్యూ, సీజనల్ వ్యాధులు అరికట్టవచ్చని అన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేయడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, జడ్పిటిసి బాదావత్ బుజ్జి, ఎండిఓ వేణుమాధవ్, పీహెచ్సీ వైద్యాధికారి రాములు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలకు పొంగులేటి చేయూత

## వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు చేసిన దయాకర్ రెడ్డి

**(ఖమ్మంరూరల్-విజయంన్యూస్):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారితో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శిం చి ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. మండపానికి రూ. 5వేల చొప్పున ప్రతీ మండపానికి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు దయాకర్ రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. ఈ పర్యటనలో వారి వెంట పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, గోనె భుజంగ రెడ్డి, కె. చంద్రశేఖర్, మెండె వెంకటేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, బైరు హరినాథ్ బాబు, కన్నెటి వెంకన్న, బోడా వెంకన్న, భద్రకాళి, గునగంటి రమేష్, మురళి తదితరులు ఉన్నారు.



### నేలకొండపల్లిలో ప్రసాద రెడ్డి పర్యటన

నేలకొండపల్లి : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి నేలకొండపల్లి మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. మండపానికి రూ. 5వేల చొప్పున ప్రతీ మండపానికి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పొంగులేటి ప్రసాద రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. ఈ పర్యటనలో ప్రసాద రెడ్డి వెంట పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయ్, పగిళ్ల పృధ్వి, పుల్లమ్మ, రామకృష్ణ, జాన్ రెడ్డి, శ్రీనాథ్, మామిడి వెంకన్న, చిలకల సీత, మధు తదితరులు ఉన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# తల్లిదండ్రులు బాధ్యతగా మెలగాలి...

## విద్యార్థులకు సెలఫోన్లు ఇవ్వకండి..
## విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసా చారి

(కూసుమంచి-విజయంన్యూస్)

ఉపాధ్యాయులే కాక తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల బాధ్యతతో మెలిగినప్పుడే విద్యార్థులు చదువులో రాణించగలుగుతారని విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసా చారి అన్నారు. శనివారం కూసుమంచి మండలంలో పలు పాఠశాలలను సందర్శించారు. తొలుత నేలపట్ల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం పాల్గొన్నారు. అనంతరం పీఎస్ నేలపట్లలో మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. అక్కడే విద్యార్థులకు అందించే రాగిజావ రుచి చూశారు. కూసుమంచి, పాలేరు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పొద్దంతా పాఠశాలకు వెళ్లి వచ్చిన విద్యార్థులకు తల్లిదండ్రులు ఇంటి దగ్గరు చదువుకునే వాతావరణం కల్పించాలన్నారు. పిల్లలు చదివే సమయంలో తల్లిదండ్రులు టీవీ సిరియల్స్ చూస్తుంటే విద్యార్థుల ఏకగ్రత దెబ్బతీంటుందన్నారు. పిల్లలను తెల్లవారుజామున లేపి చదివించే అలవాటు చేయాలన్నారు. పిల్లలకు మొదటి గురువు తల్లులన్నారు. ఉపాధ్యాయుల పైన ఎంత బాధ్యతుందో తల్లిదండ్రులు పైన కూడా అంతే బాధ్యత ఉందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలను ప్రతీరోజు బడికి పంపించినప్పుడే చదువు పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు. ఇచ్చిన హోంవర్క్ను శ్రద్ధతో గమనించి ఇంటిదగ్గర పూర్తి చేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా బాధ్యతగా ప్రవర్తించినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ముఖ్యంగా టీవీలకు, సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతీ పదిహేను రోజులకు ఒక సారి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి క్లాస్ టీచర్స్ తో మాట్లాడాలన్నారు. కూసుమంచి, పాలేరు ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసా చారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఎంవో రాజశేఖర్, ఎంఈవో బీవీ రామచారి, కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి , ఎస్ ఎంసీ చైర్ పర్సన్ ఎస్కే మైమునా, సభ్యులు మోతీలాల్, పాలేరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ గంగా భవాని, చైర్మన్ ఎస్కే జిలానీ,గ్రామ పెద్దలు రమణారెడ్డి పాల్గొన్నారు.





### ఘనంగా జరుగుతున్న గణేష్ ఉత్సవాలు

ఏన్కూరు, సెప్టెంబర్ 23(విజయం న్యూస్):

మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం నాటికి గణేష్ ఉత్సవాలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. వాడ వాడలా ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లో వినాయకునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కుంకుమ పూజలు, అన్నదానాలు జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలతో గ్రామాల్లో సందడి నెలకొన్నది. వినాయకునికి ఇష్టమైన లడ్డూలు, ఉండ్రాళ్ళు, కుడుములు నైవేద్యంగా సమర్పిస్తున్నారు. రకరకాల రూపాల్లో వినాయకుని విగ్రహాలు కొలువుదీరాయి.



# అంతరాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం

**రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలు..**
**సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ సూచించారు. రానున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అధ్యక్షతన అంతర్రాష్ట్ర మరియు జిల్లా సరిహద్దు పోలీసు అధికారులతో సత్తుపల్లి మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్ లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ రూరల్ డీసీపీ అజీతా, ఏలూరు ఆడిషనల్ ఎస్పీ భాస్కర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒయస్డీ సాయి మనోహర్ , అడిషనల్ డీసీపీ కెఆర్కే ప్రసాద్ రావు, ఏసీపీలు రామనుజం, గణేష్, ప్రసన్న కుమార్, రహేమాన్, ఇంటిలిజెన్స్ అధికారులు, జిల్లా సరిహద్దు పోలీసు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దుల్లో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు మద్యం, బోగస్ ఓటర్లు, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించాలన్నారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో ఇరు జిల్లాల, రాష్ట్రాల అధికారులు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వారిని నియంత్రించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. సరిహద్దుల్లో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు.జిల్లా సరిహద్దుల్లో ఉన్న సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చెక్ పోస్టులను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసుకొని నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.




# అన్నదానం ఎంతో గొప్పది - ఎస్ఐ...

**వినాయక మండపం వద్ద నిత్యాన్నదానం..**
**మహిళలకు బహుమతులు అందించిన ఎస్సై, జర్నలిస్టులు..**

(కారేపల్లి-విజయంన్యూస్):

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపంలో కారేపల్లి ఎస్సై, మండల జర్నలిస్టులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండ గ్రామంలో రెండో వార్డులో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలో భాగంగా వార్డు మెంబర్ బాలునాయక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో తొమ్మిది రోజులపాటు నిత్య అన్నదానం ఏర్పాటు చేశారు. నిత్య అన్నదానంలో భాగంగా ఐదవ రోజు బానోతు హనుమ, నిర్మల (ఉత్తమ ఉపాధ్యాయుడు) దంపతులు, తిరుమల సింగ్ (జ్యువెలరీ షాప్) దంపతులు ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ఏర్పాటు చేశారు.. అన్నదానం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడు హనుమ - నిర్మల దంపతులను, తిరుమల సింగ్ దంపతులను రెండో వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అన్నదానం అనంతరం మహిళలకు బహుమతులను కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు, మండల జర్నలిస్టులు దమ్మలపాటి కృష్ణ, పాలిక శ్రీనివాస్, జిట్టబోయిన శ్రీనివాస్, బాలు నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ.. అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జర్పుల లాలు నాయక్,భుక్యా రామ్ సింగ్, గుగులోతు పర్శియా, బానోతు సెట్ రామ్, భావుసింగ్, భిచ్చు, యువ నాయకులు ప్రేమ్ కుమార్, జగన్ నాయక్, హేమంత్, అఖిల్, ఉదయ్, కుటుంబరావు, కమిటీ సభ్యులు విష్ణు,రాకేష్, హర్ష, ఇంద్రజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ దంపతులు

తల్లాడ సెప్టెంబర్ 23 (విజయం న్యూస్)

తల్లాడ పట్టణ పరిధిలోని గాంధీనగర్ తండాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, తల్లాడ బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నాగులు దంపతులు శనివారం ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ చల్లా తిరుమలాదేవి మాట్లాడుతూ గత వారం రోజులుగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలు ఎంతో సంతోషంగా స్వామి వారికి పూజలు చేశారని వారు కోరుకున్న కోరికలు ఆ గణేశుడు ప్రసాదించాలని కోరారు. అదేవిధంగా స్వామివారి నిమజ్జనం సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలని ఎంత ఉత్సాహంగా నిమజ్జనానికి వెళతారో అంతే సంతోషంగా ప్రతి ఒక్కరు ఇంటికి చేరుకొని వారి కుటుంబాలతో సంతోషం గడపాలని కోరారు. కార్యక్రమంలో వార్డు నెంబర్ బానోత్ రఘు, తండా ప్రజలు పాల్గొన్నారు.




# జైబోలో గణపతి





(ఖమ్మం, కూసుమంచి, సత్తుపల్లి- విజయంన్యూస్)

జైబోలో గణేష్ మహరాజుకు జై అంటూ భక్తులు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈనెల 18న వినాయక విగ్రహాలను ప్రతిష్టించగా, కొలువుదీరిన గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అనేక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా, మహిళలు కుంకుమ పూజలు చేస్తున్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు ఎమ్మెల్యేలు, ఆశావాహులు, నాయకులు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్నారు.



**ఖమ్మంలో అన్నదానాలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి**

ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. సంభాని నగర్, ముస్తఫానగర్, పంపింగ్ వెల్ రోడ్, మామిళ్లగూడెం, బి.కె. బజార్ తదితర ప్రాంతాల్లోని గణేష్ మండపాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలందరినీ సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకుని వేడుకున్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు దయాకర్ రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు.

**వినాయక విగ్రహాల వద్ద పూజలు చేసిన రాయల**

నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం గ్రామంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గణేష్ మండపాల వద్ద, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని విరాళాలు అందించారు..



**అన్నదానం మహాదానం..తిలక్**

అన్ని దానాలలో కెల్లా అన్న దానం మహాదానమని ఖమ్మం నగర పాలక సంస్థ మాజీ కార్పొరేటర్ , వైరా అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి యర్రం బాలగంగాధర్ తిలక్ అన్నారు. నగరంలోని గాంధీచౌక్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాయి. బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గణేష్ ఉత్సవ మండపంలో బాలగంగాధర్ తిలక్ ను ఘనంగా సత్కరించారు. తిలక్ అన్నదానాన్ని లాంఛనంగా ప్రారంభించారు. బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బందె సూర్య, కార్యదర్శి సతీష్ , గడ్డం శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, వీరభద్రం రావూరి వెంకటేశ్వర్లు, బాలు నారాయణ, చలపతిరావు,పాల్గొన్నారు.

**ఏఎంసి రిటైల్ కూరగాయల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం**

ఖమ్మం కార్పొరేషన్ నందు ఏఎంసి రిటైల్ కూరగాయల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం, కుంకుమ పూజ శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత అన్నదాన ప్రసాదాన్ని ప్రారంభించారు. అంతకుముందు కోలాటాలతో డప్పుల వాయిద్యాలతో ఆమెకు ఉత్సవ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రెటరీ మల్లేశం, ఏంసి రిటైర్డ్ కూరగాయల మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ ఎండి ఫజల్, విగ్రహ దాత ఎస్ కే జానీ, కార్పొరేటర్ తోట రామారావు, పాల నాగేశ్వరరావు, శెట్టి నాగేశ్వరరావు, సెక్రెటరీ కెకె.సాయి, అంజయ్య, వై వీరభద్రం, కొండలు, ముక్తా వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, టి నాగేశ్వరరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకు పూజ**

బురాహాన్ పురం 50వ డివిజన్ మేకల సంగయ్య వీధి శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకు పూజ ను నిర్వహించారు. అధిక సంఖ్యలలో మహిళా భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం సత్యబాబు, మేకల రమేష్, ఏపూరి దామోదర్, మల్లం సంతోష్, కుల్ల సంజయ్,ఆదిమూలం భాను సంతోష్, పొంగోతు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై జనసేన గొంతుక..

## సామాన్య ప్రజలకు అండగా ఉంటా.. డా:సంపత్ నాయక్



**ఏన్కూరు, సెప్టెంబర్ 23 (విజయం న్యూస్):**

మండల పరిధిలోని కొత్త మేడేపల్లిలో శనివారం నాడు జనసేన పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జ్, ఉస్మానియా ఉద్యమకారుడు డా.సంపత్ నాయక్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రజల కష్టాలను తెలుసుకొని మీకు తోడుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.అలాగే రానున్న ఎన్నికలలో ప్రజలు ఉన్నతంగా ఆలోచించి సరైన నిర్ణయాలతో మంచినీ ఎన్నుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సంపత్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుగెత్తిపోయారని సామాన్య ప్రజలు సంక్షేమ ఫలానికి కొండంత దూరంలో ఉన్నారని మారుమూల ప్రాంతాలలో కనీస రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నానా వ్యవస్థలు పడుతున్నారని అలాగే ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చిన తరువాత ఇచ్చిన మాటలను నిలబెట్టకుండా ప్రజల సొంత ఇంటి కలను కలగానే మార్చేసిందని విమర్శలను గుప్పించారు. అలాగే వైరా నియోజకవర్గంలోపాలించిన, పాలిస్తున్న వారు కమిషన్లు తీసుకొని వారు బాగుపడడానికే వాళ్లకు ఉపయోగపడిందని ప్రజలకు ఏమాత్రం సంక్షేమ ఫలాలు అందలేదని ఈసారైనా ప్రజలు మేధాశక్తితో ఆలోచించి మంచిని చేయి చేయి కలిపి చేయూతనివ్వాలని జనసేన పార్టీని వైరా నియోజకవర్గంలో గెలిచి పవన్ కళ్యాణ్ కు గిఫ్టుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు మండల కోఆర్డినేటర్ బొగ్గారపు శివకృష్ణ, బుజ్జిగాని సురేష్, జీవన్, దుర్గ అన్నమయ్య, రవి, అనిల్, పవన్, శ్రీకాంత్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న మదన్ లాల్

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి అండగా నిలిచిన మదన్ లాల్

**(వైరా-విజయం న్యూస్)**

క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన మదన్ లాల్

వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ మానవత్వాం చటుక్కున సంఘటన శనివారం చోటుచేసుకుంది .వివరాల్లోకెళ్తే బాణోత్ మదన్ లాల్ కొణిజర్ల మండలం పల్లిపాడు లక్ష్మీపురం పర్యటన ముగించుకొని ఖమ్మం వెళుతుండగా తనికెళ్ల వద్ద ఆటో కారు ఢీకొని ప్రమాదం జరిగింది ,అప్పుడే అటుగా ఖమ్మం వెళ్తున్న మదన్ లాల్ అక్కడ జనం గుంపుగా ఉండడం చూసి ఏం జరిగిందని తన కారును ఆపి పక్కన పెట్టి అక్కడికి వెళ్లి చూస్తే ప్రమాదంలో ఇద్దరు మహిళలు గాయపడిన విషయాన్ని గమనించిన మదన్ లాల్ వెంటనే అక్కడి నుండి వారిని వాహనాన్ని పిలిపించి వారికి ఆర్థికంగా డబ్బులు ఇచ్చి హాస్పిటల్ కి తరలించారు. మదన్ లాల్ వాళ్లది ఏ ఊరు ఎక్కడికెళ్లి వస్తున్నారని వివరాలను తెలుసుకున్నారు .వైరా బ్రాహ్మణపల్లికి చెందిన సావిత్రమ్మ విజయ తల్లి కూతుర్లు ఖమ్మం హాస్పిటల్ కి వెళ్లి కాలు కట్టు విప్పించుకొని వస్తున్న సమయంలో వైపు నుంచి ఖమ్మం వెళు _న్న కారు ఆటోని ఢీకొట్టడంతో ప్రమాదంలో జరిగింది అని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే తనకు ఫోన్ చేయండి అని నెంబర్ ఇచ్చి వారిని మదన్ లాల్ హాస్పటల్కి పంపించాడు.

# ప్రతిపేదవాళ్లకు స్వంత ఇంటికల నెరవేర్చడమే మా లక్ష్యం..

### జీవో 58 కింద పట్టాలను పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ



ఖమ్మం, సెప్టెంబరు 23(విజయంన్యూస్):

ప్రతి పేదవానికి స్వంత ఇంటి కల నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నగరంలోని 5,7,9,10,11,12, 20,32,37,38,47 డివిజన్లలోని లబ్దిదారులకు జీవో 58 క్రింద పట్టాలు, గృహాలక్ష్మి పథక మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాల్లో 2020 నాటికి నివాసం ఉంటున్న పేదలకు జీవో 58 క్రింద ఆధీనంలో ఉన్న ఇంటి స్థలంపై వారికే పూర్తి హక్కులు కల్పించి, నిశ్చింతగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. అదేవిధంగా ఇంటి స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించేందుకు గృహాలక్ష్మి పథకానికి రూపకల్పన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నివాస ధృవ పత్రాల ఆధారంగా మీ సేవ ద్వారా దరఖాస్తు సమర్పించిన అర్హులందరికి క్షేత్రపరిశీలన చేసి పారదర్శకంగా మొదటి విడతగా 3 వేల 2 వందల 53 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి పేదవారికి స్వంత ఇల్లు ఉండాలనే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల సంకల్పంతో పట్టణంలో ఇప్పటికే 2 వేల మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. స్వంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే స్తోమత లేని వారికి ఆర్థిక చేయూత నందించేందుకు గృహాలక్ష్మి పథకం క్రింద మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు నియోజకవర్గానికి 3 వేల మంది చొప్పున జిల్లాలో 15 వేల 5 వందల మంది లబ్ధిదారులకు మూడు విడతలుగా బేస్‌మెంట్, స్లాబ్ లెవల్, నిర్మాణం పూర్తి దశలలో ఒక్కో లక్ష రూపాయల చొప్పున మూడు లక్షలు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నియోజకవర్గానికి అదనంగా మరో వేయి గృహాలక్ష్మి ఇండ్లు మంజూరు చేశారని, దీంతో నియోజకవర్గంలో 4 వేల ఇండ్లు గృహాలక్ష్మి క్రింద మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. నగరంలోని ఇప్పటికి 2 వేల డబల్ బెడ్ రూమ్ లు రూ. 120 కోట్లతో, రూ. 120 కోట్లు గృహాలక్ష్మి పథకానికి, మొత్తంగా రూ. 240 కోట్లు ప్రభుత్వం అందజేసిందని ఆయన అన్నారు. జీవో 58 క్రింద నగరంలో దాదాపు 5 వేల మంది పేదలకు ఇండ్ల స్థల పట్టాలు ఇస్తున్నట్లు ఇట్టి స్థలం ధర రూ. 250 కోట్లకు తక్కువ ఉండదని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఒక్క ఖమ్మం నగరంలోని ఇండ్లు, ఇండ్ల స్థలాలకు రూ. 500 కోట్లు అందించిందని ఆయన అన్నారు. గృహాలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని, ప్రతి అర్హులైన పేదవారికి పథక లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ఐటి, పురపాలన శాఖ మంత్రి కే. తారకరామారావు ఈ నెల 30న జిల్లాలో పర్యటించి, రూ. 1266 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేయనున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం వుంటున్నవారికి జీవో 58 ఒక వరప్రసాదమని అన్నారు. తర తరాలుగా ఉంటున్న ఇప్పటివరకు ఆ స్థలంపై హక్కు లేక, ఏ రోజు తమ స్థలం పోతుందో అని భయంగా వుండేవారన్నారు. అట్టి వారి స్థితిగతులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి హక్కు కల్పించాలనే సంకల్పంతో జీవో 58 క్రింద రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించిందన్నారు. ప్రతి లబ్ధిదారుని వద్దకు వెళ్లి, విచారణ చేసి, లబ్ధిదారులచే దరఖాస్తు చేయించి వారికి పట్టా వచ్చేలా జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహాశీల్దార్లు కృషి చేసినట్లు, ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపట్టినట్లు తెలిపారు. జీవో 58 అమలులో ఖమ్మం జిల్లా ముందంజలో ఉందని, గృహాలక్ష్మి పథక మంజూరులు లబ్దిదారులకు అందజేయడం జిల్లాలోనే ప్రారంభం అయినట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో 315 మందికి జీవో 58 పట్టాలు, 215 మందికి గృహాలక్ష్మి పథక మంజూరు ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఏఎంసి చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరీ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహాశీల్దారు స్వామి, కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టె జానయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన మల్లి బాబు యాదవ్

తల్లాడ సెప్టెంబర్ 23 (విజయం న్యూస్)

ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే బేషరతుగా ఎత్తివేయాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్యయాదవ్,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ జిల్లా సూర్యాపేటలోని జానయ్య యాదవ్ నివాసముకు వెళ్లి వారి సతీమణి మరియు వారి అమ్మ ని కలిసి పరామర్శించారు. బీసీ కులాలలో ఐక్యత లేకపోవడం వలన అగ్రకులాల ఆధిపత్యం చలామణి అవుతుందని, మొన్నటి వరకు అధికార పార్టీ దృష్టిలో వట్టె జానయ్య యాదవ్ చాలా మంచివాడని, నాక్కూడా ఎమ్మెల్యే సీటు కావాలని అనడంతో ఇప్పుడు అధికార పార్టీ దృష్టిలో చెడ్డవాడిగా ఇన్ని కేసులు పెట్టడం జరిగిందని, ఎమ్మెల్యేగా కావాలని కోరుకోవడం తప్పా?కురుమ యాదవులకు, బహుజనులకు రాజకీయ ప్రాతినిధ్యం ఉండకుండా చేయాలనే కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని, మీ హక్కులు మీరు సాధించుకోవడం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారని అలాంటప్పుడు మంచి చురుకైన బి. ఆర్. ఎస్ పార్టీ నాయకుడి పై ఇలాంటి కేసులు పెట్టి హింసించడం చాలా దుర్మార్గమని, ఈ సంఘటన వల్ల యాదవులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒట్టే జానయ్య భార్య రేణుక,తల్లి అయిలమ్మ, యాదవ సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రాంచందర్ యాదవ్ చిన్న శ్రీశైలం యాదవ్, అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్, బండారు ప్రభాకర్, శేఖర్, మురళి, ప్రవీణ్, రాజశేఖర్, మరి మేకల కోటయ్య, సత్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సూచన

తల్లాడ సెప్టెంబర్ 23 (విజయం న్యూస్)

తల్లాడ మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం ఉదయం సీజనల్ వ్యాధులపై మండల టాస్కోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు ప్రస్తుతం వర్షాలు పడుతున్నందువల్ల ఎక్కడపడితే అక్కడ నీటి నిల్వలు పెరిగి దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు అందరూ సమిష్టిగా కృషిచేసి ప్రజలకు ఈ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు తెలియచేశారు, అదేవిధంగా మన ఇంటి పరిసరాలలో పాత టైర్లు,రోడ్లువెంబడి కొబ్బరిబోండాలు,కూలర్లు జాడీలు మొదలైన వాటిలో వర్షం నీరు చేరి దోమల వృద్ధి చెందుతాయి కాబట్టి వాటిని ఎప్పటికప్పుడు పడబోచుకోవాలని తెలియజేశారు,అదేవిధంగా మురికినీటి కాలువలను పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేసి నీటి నిల్వలు లేకుండా శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, వైద్యాధికారి రత్న మనోహర్, తల్లాడమేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, బాలపేట సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు,హెల్త్ సూపర్వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య, తల్లాడ గ్రామపంచాయతీ ఈవో ఉషారాణి, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రోజా కుమారి, సత్యవతి,అంజూ బేగం తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితో డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం

### అధికారులకు సూచించిన ఎంపిపి బానోత్ శ్రీనివాస్ నాయక్

(కూసుమంచి-విజయంన్యూస్)

అందరం సమిష్టిగా ఉండి డెంగ్యూ కేసులను నివారిద్దామని కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ సూచించారు. కూసుమంచి మండలం ఎంపీడీవో కార్యాలయంలో డెంగ్యూ వ్యాధి నిర్మూలన గురించి శనివారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించగా, కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అందరూ పర్యటించి డెంగ్యూ వ్యాధి నిర్మూలన గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. . డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లయితే మీ దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి లేదా ఆసుపత్రికి వెళ్లి తగిన వైద్య పరీక్షలు చేసుకుని చికిత్స పొందాలని. గ్రామాల్లోని ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు స్వచ్ఛంద మహిళ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఎవరికైనా జ్వరం ఉందేమో కనుక్కొని, దాని వ్యాధి లక్షణాలు తెలుసుకుని వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి గాని ఆసుపత్రికి గాని పంపించే ఏర్పాటు చేయాలని సూచించారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం పంపాలని వెంటనే ఆ గ్రామంలో హెచ్చుతాయిలో డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా చూడాలని, చికెన్ గునియా భారీ నుండి కాపాడుకోవాలని ఆదేశించారు. ఈ డెంగు వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజలు కూడా బాధ్యత వహించాలని ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని. ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి పాల్గొన్నారు.

## ఈటెల, గరికపాటిలను కలిసిన బీపీ నాయక్

(మణుగూరు-విజయంన్యూస్):

రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, మిషన్ 12 కమిటీ చైర్మన్ గరికపాటి మోహన్ రావు లను కలిసిన రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్, మణుగూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో తెలంగాణలో అత్యధిక శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలకు మేలు కోసం పథకాలు రచించి తగిన హామీలు మేనిఫెస్టో రూపంలో ఇవ్వాలని, వైరా నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చే ప్రాజెక్టులను పథకాలను మరియు ప్రజల మనసులో ఉన్న అనేక అంశాలను వారితో చర్చించారు. వాటిని కచ్చితంగా మేనిఫెస్టోలో పొందుపరిచే విధంగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోసూరి గోపాలకృష్ణ, నల్లమోతుల రమేష్ తదితర నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ శశి కిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడించిన అంగన్వాడీలు..

### అంగన్వాడి ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని..
### కనీస వేతనం అమలు చేయాలని ధర్నా..
### పోలీసులు ,అంగన్వాడి మధ్య తోపులాట

(కూసుమంచి-విజయంన్యూస్)



అంగన్వాడి ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ .26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని అంగన్వాడి ఉద్యోగులు ముట్టడించారు. శనివారం మండల కేంద్రంలోని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని అంగన్వాడి ఉద్యోగులు ముట్టడించారు. ఈ సందర్భంగా పోలీసులు అంగనవాడి ఉద్యోగుల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. అనంతరం క్యాంపు కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో అంగన్వాడి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి కోటేశ్వరి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలతో వెట్టిచాక చేయించుకుంటుందని కనీస వేతనం అమలు చేయడం లేదని చాలీచాలని వేతనాలతో జీవితాలను కడు దుర్భర పరిస్థితులలో అడుగుతున్నామని అలాంటి అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర యూనియన్ పిలుపులు భాగంగా ఈ ధర్నా నిర్వహించామని ఆమె తెలియజేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రాష్ట్ర జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె విరమింపజేయాలని, అలా కాకుండా బెదిరింపులకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరిక చేశారు. ముందుగా మండల సెంటర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు, సిఐటియు జిల్లా నాయకులు వశపొంగు వీరన్న, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు కే సుధా రాణి ,జిల్లా సహాయ కార్యదర్శి కే ఉమాదేవి, ఎఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద వెంకటేశ్వర్లు, తిరుమలయపాలెం ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మంజుల కుమారి ,వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రేణుక ,సెక్టార్ బాధ్యతలు పద్మ, సారిక, జయమ్మ, అప్పమ్మ, ఆదిలక్ష్మి, లక్ష్మీకాంత, రేణుక, కే ఉమాదేవి ,నాగమణి, పుష్పలత ,అనురాధ, సుహాసిని, భారతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయండి

### ఈనెల 26న హైదరాబాద్ ఇందిరాపార్కులో జరిగే మహాధర్నా ను జయప్రదం చేయండి
### ఖమ్మంలో మహాధర్నా గోడ పత్రికలు ఆవిష్కరించిన ఆర్టీసీ జెఎసి నేతలు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద మంగళవారం జరగనున్న ఆర్టీసీ ఉద్యోగుల మహాధర్నా జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) పిలుపుమేరకు ఖమ్మం డిపో జేఏసీ నాయకులు బేతంపూడి బుచ్చిబాబు, తోకల బాబుల ఆధ్వర్యంలో మహాధర్నా ప్రచార గోడ పత్రిక లను ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పాటి అప్పారావు, కన్వీనర్ పిట్టల సుధాకర్‌లు ఆవిష్కరించారు. శనివారం ఉదయం ఖమ్మం డిపో వద్ద గోడ పత్రికలు ఆవిష్కరించిన అనంతరం పాటి అప్పారావు,పిట్టల సుధాకర్ లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జరిగే మహాధర్నా ను ఆర్టీసీ ఉద్యోగులు జయప్రదం చేయాలని మంగళవారం రోజు ఉంటే డ్యూటీలో లేకుంటే ఇందిరాపార్కు మహాధర్నాలో ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే దానికంటే ముందు 2017, 2021 రెండు వేతన సవరణ ల సమస్యను పరిష్కారం చేయాలని,ఇప్పటివరకు రావలసిన రెండు డి.ఎ లతో పాటు తొమ్మిది డి.ఎ ల ఎరియర్స్ ను చెల్లించాలని, 2013 వేతన సవరణకు సంబంధించిన 50 శాతం బాండ్ల డబ్బులను వెంటనే చెల్లించాలని,సస్పెండ్ మరియూ రిమూవల్ అయిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పలు సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 26 న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమము ను జయప్రదం చేయాలని కోరారు.యావత్ ఆర్టీసీ కార్మిక వర్గం మొత్తం ఉంటే డ్యూటీలో ఉండాలి!లేదంటే హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాలో ఉండాలని! పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ జేఏసీ నాయకులు పిల్లి రమేష్, తోకల బాబు, బొల్లికొండ వెంకన్న, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రాయపాటి వీరభద్రం, ఆర్.ఎస్. నారాయణ, ఖమ్మం డిపో జేఏసీ చైర్మన్, కన్వీనర్లు బేతంపూడి బుచ్చిబాబు,గుండు మాధవరావు,నాయకులు పగిళ్లపల్లి నర్సింహారావు, హెచ్చు బసవయ్య, బి.ఎన్.రావు, ప్రసాద్, యాదగిరి, లక్ష్మణ్, ఆదిలక్ష్మి, బీ.వీ.రెడ్డి, గుగ్గిళ్ళ రోశయ్య, పాషా, ఎమ్మెస్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలను కలిసిన బీసీ నేత వెంకన్న యాదవ్

(కూసుమంచి-విజయంన్యూస్)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పాలేరు నియోజకవర్గ బీసీ నేత, సామాజికవేత్త, గట్టుసింగారం మాజీ సర్పంచ్ లోడిగ వెంకన్న యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తుమ్మల నాగేశ్వరరావు ఇటీవలే ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. అనంతరం హైదరాబాద్ లోని మైహోమ్ భూజ్ నందు తన నివాసంలో తుమ్మల నాగేశ్వరరావును కలిసిన లోడిగ వెంకన్న యాదవ్ ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లినందుకు అభినందించారు. ఈ మేరకు లోడిగ వెంకన్న యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా లేఖను తుమ్మల సమక్షంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడికి పంపించారు. ఈ సందర్భంగా గంట పాటు పాలేరు నియోజకవర్గం, ఖమ్మం రాజకీయాలపై చర్చించారు. పాలేరులో పోటీ చేస్తున్నారా..? అని తుమ్మల నాగేశ్వరరావును అడగ్గా, అదిష్టాన నిర్ణయం అని అన్నట్లుగా తెలుస్తోంది. ఈ సందర్భంగా లోడిగ వెంకన్నయాదవ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ కు మంచి రోజులు వచ్చినట్లేనేని, ముఖ్యంగా ఖమ్మం కాంగ్రెస్ కు మరింత బలం చేకూరిందన్నారు. పదికి పది స్థానాలు గెలుచుకునేంత బలం చేకూరిందన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని తుమ్మల నాగేశ్వరరావు సంకల్పబలంతో ఉన్నారని అన్నారు.



# కాంగ్రెస్,కామ్రేడ్ల స్నేహం చిగురించేనా..?

(మొదటిపేజీ తరువాయి..)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అసెంబ్లీ, పార్లమెంట్ లో తమ ప్రాభల్యం చాటుకునే కమ్యూనిస్టు పార్టీలు ప్రస్తుతం ఒక్క సీటును కూడా గెలిచే పరిస్థితి లేకుండా పోయింది.. **2014**లో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఆ తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో ఒక్క స్థానాన్ని దక్కించుకోలేకపోయాయి. అంతే కాకుండా రాజకీయ తప్పటడుగులు వేస్తుండటంతో ఆ పార్టీలకు విశ్వసనీయత లేకుండా పోతుంది. ప్రజలు కూడా రిసీవ్ చేసుకోలేకపోతున్నారు. అందుకే తెలంగాణ కమ్యూనిస్టు పార్టీలు ప్రాభల్యం కోల్పోయాయి. కమ్యూనిస్టు పార్టీలు వీడిపోవడం, వర్గాలుగా మారిపోవడం, ఏ పార్టీ దారి ఆ పార్టీదే అన్నట్లుగా ఉంది. **2014** ఎన్నికలను పరిశీలస్తే వైసీపీ పార్టీతో సీపీఎం పార్టీ పొత్తు పెట్టుకోగా, కాంగ్రెస్ పార్టీతో సీపీఐ పార్టీ పొత్తు పెట్టుకుంది.. ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని కాదని కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నాయి.. **2018** గత అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగా పోటీ చేయగా, సీపీఐ పార్టీ ఒంటరిగా పోటీ చేశాయి.. ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు పలికితే, నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ కు మద్దతు తెలిపాయి. ఏ జిల్లాకు ఆ జిల్లా పొత్తులు పెట్టుకోవడంతో కూడా ఆ పార్టీలు దెబ్బతిన్నాయనే చెప్పాలి. ఇక మునుగోడు ఉప ఎన్నికల్లో అవసరం లేకున్న అధికార బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం ఆ పార్టీలపై ప్రజలకు విశ్వాసం పోయింది.. అంతేకాదు.. స్వంత పార్టీలోనే వ్యతిరేకత వచ్చింది.. అయినప్పటికి పర్వాలేదు అధికార పార్టీతో పొత్తు మంచిదే సీట్లు పెరుగుతాయి, అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉంటుందని కమ్యూనిస్టులు భావించారు. కానీ సీఎం కేసీఆర్ రాజకీయ ఎత్తుగడకు కమ్యూనిస్టు పార్టీలు నోరేళ్లపెట్టాల్సి వచ్చింది. కేసీఆర్ కు తోక పార్టీలుగా మారిపోయాయి.. ఈ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాలపై ఆ పార్టీ కార్యవర్గాలు మండిపడినట్లు తెలుస్తోంది.. నిర్ణయాల్లో లోపం కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

## కాంగ్రెస్‌తో పొత్తు ఏమైనట్లు..?

సీపీఎం, సీపీఐ పార్టీలను సీఎం కేసీఆర్ పట్టించుకోకుండా టిక్కెట్లు ప్రకటించిన నేపథ్యంలో ఆ రెండు పార్టీలో డైలమాలో పడిపోయాయి. చివరికి కాంగ్రెస్ తో దోస్తికి సై అన్నాయి.. కానీ సీపీఎం, సీపీఐ పార్టీల అధిష్టానాలు ఇప్పటి వరకు కలిసి సమావేశం నిర్వహించలేదు.. రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్ నాయకులతో సమావేశాలు నిర్వహించలేదు.. కానీ ప్రకటనలు మాత్రం చేస్తున్నాయి.. కాంగ్రెస్ మాకు నచ్చిన సీట్లు ఇస్తే పొత్తులు ఆలోచిస్తామని సీపీఎం ప్రకటిస్తుంటే, సీపీఐ పార్టీ నాయకత్వం మాత్రం నేరుగా కాంగ్రెస్ నేతలను కలిసి వారి డిమాండ్ పత్రాన్ని అందించారు. కొత్తగూడెం సీటును తమకే ఇవ్వాలని సీపీఐ బలంగా కోరడం, గతంలో బీఆర్ఎస్ నేతల్లో టెన్షన్ కు కారణమైంది. మునుగోడు ఉపఎన్నిక తర్వాత కమ్యూనిస్టులతో పొత్తు ఉంటుందని సీఎం కేసీఆర్ ప్రకటించడం కొత్తగూడెం నేతలకు మింగుడు పడలేదు. ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపించిన నేతలు రాబోయే ఎన్నికల్లో పొత్తులు, సీట్ల సర్దుబాటు విషయమై ఒత్తిడికి లోనయ్యారు. అయితే సీఎం కేసీఆర్ ఏకపక్షంగా తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించి పొత్తులకు ఆస్కారం లేదని తేల్చి చెప్పారు. అప్పటి నుంచి కాంగ్రెస్, సీపీఐల మధ్య పొత్తుపై ఊహాగానాలు మొదలయ్యాయి. కొత్తగూడెం, మునుగోడు, బెల్లంపల్లి, వైరా, హుస్నాబాద్ స్థానాలను ఇవ్వాలని సీపీఐ పార్టీ కాంగ్రెస్ ముందు డిమాండ్ ఉంచింది.. ముఖ్యంగా కొత్తగూడెం నుంచి పోటీ చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఏడాది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాపోరాటాలు చేస్తూ కేడర్ని క్రియాశీలకంగా ఉంచుతున్నారు. కొత్తగూడెం సీటు వ్యవహారం తేలాకే మిగిలినవి చర్చలోకి వస్తాయని ఇప్పటికే కూనంనేని పలుమార్లు తేల్చి చెప్పారు. దీంతో పొత్తుల సందర్భంగా కొత్తగూడెం సీటు విషయంలో పీటముడి పడే అవకాశం ఉంది. ఇక పాలేరు నియోజకవర్గం విషయంలో అదే పీటముడి ఉంది.. కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న పాలేరు సీటును సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు అడుగుతున్నారు. ఆ సీటు ఇస్తేనే పొత్తులు ఉంటాయని ప్రకటిస్తున్నారు. పాలేరు, భద్రాచలం, వైరా, మిర్యాలగూడెంతో పాటు మరో రెండు స్థానాలను అడిగినట్లు తెలుస్తోంది.. భద్రాచలం ఇప్పటికే సిట్టింగ్ సీటు, పాలేరు ఇచ్చే అవకాశం లేదు. అందుకే సీపీఎం పొత్తుల గురించి ఆలోచించడం లేదని తెలుస్తోంది..

## టిక్కెట్లను ప్రకటించే పనిలో కాంగ్రెస్

ఒక వైపు ఎన్నికలు సమీపిస్తున్న తరుణం.. మరో వైపు టిక్కెట్లను ప్రకటిస్తున్న సందర్భం.. ఈ దశలో పొత్తుల ఎత్తులు అత్యంత కీలకం.. రాబోయే ఎన్నికల్లో పొత్తులు పెట్టుకునే పార్టీలు ఇప్పటికే టిక్కట్ల చర్చలు పూర్తి కావాల్సి ఉంది.. కానీ ఇప్పటి వరకు సీపీఎం, కాంగ్రెస్, సీపీఐ ల మధ్య పొత్తుల చర్చలు జరగలేదు. సీపీఐ పార్టీ మాత్రమే కాంగ్రెస్ నేతలను కలిసి తమ డిమాండ్లను చెప్పగా, సీపీఎం మాత్రం జాతీయ కమిటీకి అప్పగించింది.. జాతీయ స్థాయి కమిటీలో కూడా ఎక్కడ పొత్తులపై చర్చలు జరిపినట్లు కనిపించడం లేదు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం తమ పనితాము చేసుకుంటూ వెళ్తున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలకు అశావాహుల నుంచి దరఖాస్తులు తీసుకున్న కాంగ్రెస్ పార్టీ అదిష్టానం, ఇప్పటికే స్క్రీనింగ్ కమిటీ ద్వారా అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి అదిష్టానానికి పంపించారు. అతి త్వరలోనే ఫైనల్ లిస్ట్ బయటకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే సీపీఐ, సీపీఎం పార్టీల పొత్తులతో ముందుకు వెళ్తారా..? లేదంటే అభ్యర్థులను ప్రకటించేస్తారా..? అనే విషయంపై స్పష్టత లేదు.అయితే కొత్తగూడెం సీటు విషయంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా ఉన్నట్లు సమాచారం. కొత్తగూడెం, మునుగోడు స్థానాలను సీపీఐకి కేటాయించి , సీపీఎంకు మిర్యాలగూడెం తో పాటు మరో సీటును కేటాయించే అవకాశాలున్నాయి. ప్రభుత్వం వచ్చిన తరువాత ఇరు పార్టీలకు ఎమ్మెల్సీ, లేదంటే రాజ్యసభ సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ విషయంపై సీపీఐ మౌకికంగా అంగీకరించినట్లుగా తెలుస్తోంది. సీపీఎం పార్టీ మాత్రం పాలేరు టిక్కెట్ ఇస్తేనే పోత్తులు ఉంటాయని చెబుతున్నారు. చూడాలి మరీ కాంగ్రెస్, కమ్యూనిస్టుల పొత్తు ఏ స్థాయిలో ఉంటుందో..? ఎవరేవరికి టిక్కెట్లు వస్తాయో..? ఎవరు బెట్టు తిగుతారో..? ఎవరు బెట్టుగా ఉంటారో..? వేచి చూడాల్సిందే..

# మాట ఇచ్చి తప్పేవాడే కెసిఆర్

**పోడు రైతులకు పట్టాలు పంచడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలం**

**బిజెపి అధికాంలోకి వస్తె 50 ఏళ్లు దాటిన వాళ్లకి ఇంట్లో ఇద్దరికీ పింఛన్**

**పినపాకలో రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడిన మాజీ మంత్రి ఈటేల రాజేందర్**

(మణుగూరు-విజయంన్యూస్)

ఎన్నికల ముందు గొప్పలు చెప్పి లేనివి ఉన్నట్లు చూపించి మాయమాటలతో ఎన్నికల్లో గెలిచి, ఆ తరువాత ఎన్నికల హామిలను మర్చిపోవడమే సీఎం కేసీఆర్ నైజమని, మాట ఇచ్చి తప్పేవాడే సీఎం కేసీఆర్ అని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆరోపించారు. మణుగూరు పట్టణం లోని గిరిజన భవనం లో బీజేపీ పార్టీ నియోజ కవర్గ స్థాయి సమావేశం నిర్వహిం చారు. ముఖ్య అతిధులుగా బిజెపి ఎన్నికల కమిటి చైర్మన్ ఈటెల రాజేందర్ హాజరైయ్యారు. అంబేద్కర్ సెంటర్ నుండి సురక్ష బస్టాండ్ వరకు బీజేపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహి ంచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణు గూరు లో బీజేపీ నియోజకవర్గ సమావేశా



నికి హాజరైన ఈటెల మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం లోని ప్రజలను మోసం చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి సిద్ధమయ్యారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మాయల గారడి చేసి మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని నీరు పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన పాపను పోలేదన్నారు, రాష్ట్రంలో వైద్యం, విద్య ను భ్రష్టు పట్టించదాని రాత్రి పగలనకా కష్టపడి చదువుకొని పరీక్షలు రాస్తే ప్రశ్న పత్రాలను లీకేజీలు చేసి విద్యార్థులను తీవ్ర అన్యానికి గురిచేస్తున్న ఏకకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. అర్ధ రాత్రి వైద్యం అందడం లేదుకని ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుందన్నారు. మాట ఇచ్చి తప్పేవాడే కెసిఆర్ అన్నారు. పినపాక నియోజకవర్గంలో ఈ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లు ఎవ్వరికీ ఇవ్వలేదన్నారు,బిజెపి అధికాంలోకి వస్తె



**50** ఏళ్లు దాటిన ఇద్దరు దంపతులకు పెన్షన్ , పెళ్లిపందిరిలోనే కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తాం అన్నారు. పోడు రైతులకు పట్టాలు పంచడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు,బిజెపి అధికారంలోకి వస్తే నాణ్యమైన ప్రభుత్వ విద్యా, వైద్యం అందిస్తాం అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ప్రభుత్వ భూములు ,దేవాలయ భూములు , అవుట్డోర్ రింగ్ రోడ్డు ని అమ్మి వేల కోట్ల రూపాయల దోచుకున్నాడని ఆ డబ్బుతోటే ఎలక్షన్లలో గెలవాలని చూస్తున్నాడంటూ అ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు... పినపాక నియోజకవర్గంలో ఎంతమందికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇచ్చావ్ అంటూ ప్రశ్నించారు. బిజెపి అధికాంలోకి వస్తె **50** ఏళ్లు దాటిన వాళ్లకి ఇంట్లో ఇద్దరికీ... పెన్షన్ ఇస్తామని హామినిచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే పెళ్లిపందిరిలోనే కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తామని హామినిచ్చారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులను పొడుభూములు విషయంలో ఫారెస్ట్ అధికారులు బూటు కాలితో తన్నిన మాట వాస్తవమ కాదా..? అని ప్రశ్నించారు. పేదింటి పిల్లలకు కార్పొరేట్ స్థాయి లొ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. కెసిఆర్ పాలనలో రైతులు, విద్యార్థుల, మహిళలు, నిరోధ్యోగులు ఎవరు కూడా సంతోషంగా లేరని, ఒక్క టాబ్లెట్ కావాలి అంటే అర్ధ రాత్రి పూట దొరకటం లేదన్నారు. కానీ తెలంగాణ మాత్రం మద్యం మాత్రం ఏ బెల్ట్ షాప్ లో చూసిన దొరుకుతుందని ఆరోపించారు. దేవాలయ భూముల, ఫారెస్ట్, ప్రభుత్వ భూములను కెసిఆర్ ప్రభుత్వం అమ్మేస్తుందన్నారు. మూడు నెలల ముందే బార్ షాప్ లకు వేలంపాటను వేసి డబ్బు ముందు గానే పోగు చేసుకున్న సీఎం కేసీఆర్ ప్రజల జేబులు ఖాళీ చేశారని అన్నారు. రాజకీయ నాయకులకు ఎంపీటీసీలకు, సర్పంచ్ లకు డబ్బులు పదవులు డబ్బు ఆశ చూపి కెసిఆర్ వైపు తిప్పుకుంటున్నారని అయన ఆరోపించారు. **2018** ఎన్నికలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారిని తెరాస పార్టిలో చేర్చుకున్నారని పార్టీ మారి కండవ కప్పుకున్న ఎమ్మెల్యే లను, ఎంపీ లను, ఎమ్మెసి లను బర్తరఫ్ చేయాలని చట్టంలో ఉన్నప్పటికీ వారి పై ఏటువంటి చర్య తీసుకోలేదని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ గెలుపే నా లక్ష్యం

**పాలేరు రేసులో నేను ముందున్నా**
**ఎప్పుడో మాట్లాడిన వీడియోను పట్టుకుని అధికార పక్షం పబ్బం గడుపుకుంటుంది**
**పార్టీలోకి ఎవరు వచ్చినా మా నాయకులే**
**విలేకర్లు సమావేశంలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు**

(నేలకొండపల్లి -విజయం న్యూస్)

కాంగ్రెస్ గెలుపే నా ధ్యేయమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడంతో పాటు ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నానని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రకటించిన ఆ ఆరు వాగ్దానాలను తప్ప కుండా అమలు చేస్తామని, ఇదే విషయాన్ని సోనియాగాంధీ నోటితోనే చెప్పారని హామీనిచ్చారు. కాంగ్రెస్ హామీలను ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మీద ఉందన్నారు. వరి పంటకు





నేలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరవై సంవత్సరాల తెలంగాణ పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారైన్నారు. సోనియాగాంధీ 2014లో తెలంగాణా ఇచ్చారు.. దురదృష్టవశాత్తు తొమ్మిది న్నర సంవత్సరాలుగా తెలంగాణా ప్రజలను మోసం చేస్తూ కేసీఆర్ తన పబ్బం గడుపుకుంటున్నారని విమ్మర్శించారు. హైదరాబాద్ లో జరిగిన విజయభేరీ సభలో సోనియా గాంధీ ఆరు గ్యారెంటీ ప్రకటించారని, తెలంగాణా ప్రజలు ఆశలు నెరవేర్చాలని తెలంగాణ ఇచ్చామని, వారి కలలు నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజల జీవితాలు బాగుంటాయని రాయల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సోనియాగాంధీ క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తామని, ఆనాడు ఇందిరమ్మ ఇళ్ళు తప్ప ఇంతవరకు పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కచ్చితంగా ప్రతి కుటుంబానికి రూ.5లక్షలతో ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన వారికి ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షలతో ఇండ్లను మంజూరు చేస్తామని సోనియాగాంధీ హామీనిచ్చారని, కచ్చితంగా ఇచ్చితీరుతామని అన్నారు. భార్య భర్తకు చేయూత పథకం కింద పెన్షన్లు ఇస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులను ఇస్తున్నామన్నారు. నేలకొండపల్లి మండలం లో ప్రతి ఇంటికి వెళ్లి కార్డులు అందిస్తున్నామని, గత కొంతకాలంగా పార్టీ కోసం కష్టపడ్డారో వారికి అవకాశం కల్పిస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఒకటే కుటుంబం.. ఎవరైతే కాంగ్రెస్ పార్టీలో కి వచ్చారో వారందరిని గౌరవం ఇస్తామని స్పష్టం చేశారు. వారంత మా సోదరులేనని, అందరితో కలిసి పనిచేస్తామన్నారు.

## అధిష్టానం పరిశీలనలో నాపేరు ఉంది

పాలేరు రేసులో నేను ముందున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేశామని, పదేళ్ళుగా పార్టీలో ఎలాంటి పదవి లేకపోయినా కార్యాకర్తలకు అండగా ఉంటూ భరోసానిస్తూ కష్టకాలంలో అండగా ఉంటూ, అదుకుంటూ వచ్చానని అన్నారు. పార్టీ కోసం చాలా కష్టపడ్డానని, అధికార పార్టీకి భయపడుతున్న తరుణంలో ఎమ్మెల్సీగా ఖమ్మం నుంచి పోటీ చేసి, అధికార పార్టీకి ముచ్చేమటలు పట్టించామని అన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో పార్టీని అద్భుతంగా ముందుకు తీసుకెళ్లామన్నారు. కష్టపడిన వారికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తింపు నిస్తుందని, ఆ నమ్మకం నాకు ఉందన్నారు. నా గురించి అధిష్టానమే అన్నీ చూసుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సందర్భాలలో చాలా మందికి న్యాయం చేసిన ఘటనలు ఉన్నయ్యాన్నారు. పార్టీ లోకి ఎవరు వచ్చినా వాళ్ళను మా నాయకులు గానే చూస్తామన్నారు. ఎప్పుడో మాటలను సామాజిక మాధ్యమాలలో ట్రోల్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారరి ఆరోపించారు. నా ప్రయత్నాన్ని కాంగ్రెస్ పెద్దలు గుర్తించారని అన్నారు. నాకు టిక్కెట్ వస్తుందనే నమ్మకం నాకు ఉందని, నా కోసం పనిచేస్తున్న నాయకులందరు కూడా నాకు టిక్కెట్ వస్తుందని చెబుతున్నారని, పాలేరు నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ అదిష్టానం కూడా అదే చెబుతుందని అన్నారు. నేను కాంగ్రెస్ పార్టీ కోసం, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని, పార్టీలోకి ఎవరు వచ్చిన కచ్చితంగా వాళ్లందరు మా పార్టీ వాళ్లుగానే గుర్తిస్తామని అన్నారు. పదేళ్ల పాటు పదవులు లేకుండా పార్టీ కోసం పనిచేశామని, రాబోయే రోజుల్లో మరింతగా కష్టపడి పాలేరులో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తానని హామీనిచ్చారు. కార్యకర్తలు కానీ నాయకులు కానీ మనలో మనల్ని విమర్శలు చేసుకోవద్దన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు జర్నలిస్టుల కు స్థలాలు ఇచ్చారని, కేసీఆర్ పాలనలో అందరూ మోస పోయారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వాని ఇంటికి పంపడమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేయాలన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకోవడం కోసమే ఆచరణ సాధ్యం అయిన పథకాలు పెట్టామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేసే మాటలు చెప్పదోన్నరు. 120 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ ఆచరణ సాధ్యం కాని విషయాలు చెప్పదని అన్నారు. ప్రజలందరు పథకాలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీని నమ్ముతారో..? మాయమాటలు చేసే మోసపూరిత పథకాలను అమలు చేసే బీఆర్ఎస్ మాటలు నమ్ముతారో ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జర్రిపోతుల అంజని,ఖమ్మం జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు,పాలేరు నియోజకవర్గ బిసి సెల్ నాయకులు జెర్రిపోతల సత్యనారాయణ,నెలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భుక్య చిన్న నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపూడి నారాయణరావు,నేలకొండపల్లి మాజీ ఉప సర్పంచ్ కందిమల్ల హరి,పాలడుగు అప్పారావు,పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు సూరిపల్లి రవి,రాజేష్ పురం ఉప సర్పంచ్ చిట్యాల,రమేష్ టోపీ మండలం నేలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మామిడి,పాలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ పగడి కత్తుల సుదర్శన్,నెలకొండపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి నాగరాజు,యాతాకల శ్రీనాథ్ గట్టిగుండ్ల విజయ్,ధనావతు సంతోష్,ధనావతు హరీష్,ధీరవత ఉపేందర్ బానోతు సుమన్,భూక్యరాజో గాలిబు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై విమ్మర్శలు చేస్తే ఊరుకోం

## ఎన్నారై బోడ రాజ్‌పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు

(కూసుమంచి-విజయంన్యూస్)

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ అనుచరుడు రాజ్ బోడ ఎన్నారై పైన కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కూసుమంచి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎన్నారైగా విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ సోషల్ మీడియా వేదికగా చేసుకొని పిచ్చికూతలు కూయడం కాదు దమ్ముంటే స్వదేశానికి వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించు అంతేగాని కారు కూతలు కూయడం మానుకోవాలని హితవు పలికారు. లేకుంటె రాబోయే రోజుల్లో నీపై జరిగే పరిణామాలు చాలా కఠినంగా ఉంటాయని గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నామని అన్నారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుల వారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల విదేశాల నుండి రప్పించి మరి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ మరియు పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ ఉప్పల మంజుల, అసెంబ్లీ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్ యాదవ్ , ఉపాధ్యక్షులు నల్లగట్ల శంకర్ మహారాజ్, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి, ట్రెజరర్ తోళ్ల వీరస్వామి, కూసుమంచి మండల అధ్యక్షుడు దుంపల సాయిచరణ్,నెలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

